మహిళా సాధికారతే ధ్యేయంగా సీఎం పాలన

- జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక
- రూ.1.31 కోట్లతో నిర్మించిన మహిళా సాధికార సముదాయ దుకాణాలను ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ హారిక, ఎమ్మెల్యే సింహాద్రి


మహిళా సాధికార సముదాయ దుకాణాలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హారిక, ఎమ్మెల్యే సింహాద్రి

అవనిగడ్డ: ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మహిళలు ఎదిగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయ రోడ్డులో రూ.1.31 కోట్లు జెడ్పీ, మహిళా సాధికార నిధులతో నిర్మించిన 24 షాపుల సముదాయాన్ని గురువారం జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ హారిక మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఈ దుకాణాల సముదాయాన్ని నిర్మించినట్టు చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేలా సీఎం పాలన సాగిస్తున్నారని, మరోసారి ఆయనకు అవకాశం ఇస్తే మహిళల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొస్తారని చెప్పారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ అవనిగడ్డలో నిర్మించిన 24 షాపులను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతువిభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, యూత్ నాయకులు సింహాద్రి వికాస్, ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీ నారాయణ, ఎంపీడీవో మరియాదేవి, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, ఎంపీటీసీలు గోళ్ళ కృష్ణకుమారి, తోట గణేష్, బడే రమాదేవితో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జేసీ ఆకస్మిక తనిఖీ



గూడూరు: గూడూరులో రేషన్ పంపిణీ వాహనాన్ని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి 9 గంటల సమయంలో గూడూరు వచ్చిన జేసీ ఎంటీయూ వాహనంలో రేషన్ పంపిణీ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. లబ్ధిదారులతో పంపిణీ ఎలా జరుగుతుందని అడగ్గా లబ్ధిదారులు రేషన్ పంపిణీపై సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీలో జేసీతో పాటు డీఎస్‌వో పార్వతి పాల్గొన్నారు.

పెండ్లి కుమారుడిగా ముస్తాబైన సంగమేశ్వరుడు

సంగమేశ్వరం(నాగాయలంక): మండలంలో చారిత్రక ప్రసిద్ధి కలిగిన పురాతన శ్రీగంగా పార్వతీ సమేత సంగమేశ్వరస్వామి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం శ్రీకారం జరిగింది. దేవదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో 10వ తేదీ వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో అయ్యవారు, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెగా ముస్తాబు చేశారు. కొక్కిలిగడ్డ రామచంద్రరావు, నాగరోజా దంపతులు పీటలపై కూర్చున్నారు. తొలిరోజు వేడుకలో భాగంగా ఆలయ ఈఓ సీహెచ్ సుధాకరరావు, గ్రామ పెద్దల పర్యవేక్షణలో పుణ్యాహ వచనం, అంకురారోహణ, వాస్తుపూజ, ధ్వజారోహణ, యాగశాల ప్రవేశం, బలిహరణ నిర్వహించారు.

బందలాయిచెరువులో శిలువ మార్గం

బందలాయిచెరువు(అవనిగడ్డ): మండల పరిధిలోని బందలాయిచెరువులో ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో గురువారం శిలువ మార్గం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వాసులు ఏసుక్రీస్తు ప్రతిమ ఉన్న శిలువను ఎత్తుకుని క్రైస్తవ గీతాలు ఆలపిస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని 14 స్థలాల్లో పర లోక ప్రార్థన, జపమాల చదివారు. అనంతరం స్థానిక ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ సురేష్ మెర్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం విశ్వాసులకు అన్నదానం చేశారు.

సుబ్బారాయుడి గ్రామోత్సవం

మోపిదేవి: శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి మహాశివరాత్రి సందర్భంగా గురువారం రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం ఆలయంలో ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ప్రత్యేక పల్లకీలో ఆలయ ప్రదక్షిణ చేసిన అనంతరం నెమలి వాహనంలో ఊరేగించారు. భక్తులు దారి పొడవునా స్వామివారికి పండ్లు, పూలు, టెంకాయలు అందించి హారతులు అందుకున్నారు.

అభ్యర్థుల ఖర్చుల వివరాలను పకడ్బందీగా చేపట్టాలి

చిలకలపూడి(మచిలీపట్నం): ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల వివరాలను పకడ్బందీగా చేపట్టాలని ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి భాస్కరరావు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో గురువారం ఎన్నికల వ్యయ పరిరక్షణపై గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. భాస్కరరావు మాట్లాడుతూ పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న అభ్యర్థులు రూ.95 లక్షలు, అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థి రూ.40 లక్షల వరకు ఖర్చు చేసేందుకు పరిమితి ఉందన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పనిసరిగా ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరవాలన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు వచ్చిన సమయాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ఖర్చుల లెక్కలను చూపాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, వివిధ రకాల మాధ్యమాల్లో ప్రచురితమవుతున్న ప్రకటనలకు ముందుగా తప్పనిసరిగా ఎంసీఎంసీ కమిటీ నుంచి అనుమతి పొందాల్సి ఉందన్నారు. శిక్షణ తరగతుల్లో మీడియా నోడల్ అధికారి ఎం.వెంకటేశ్వరప్రసాద్ పాల్గొన్నారు.

మృతుని భార్య ఖాతాలో రూ.5 లక్షల వైఎస్సార్ బీమా జమ

ఘంటసాలపాలెం(ఘంటసాల): ఘంటసాలపాలెం గ్రామానికి చెందిన గొరుముచ్చు వెంకట శ్రీనివాసరావు ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందారు. మృతుని భార్య కోటేశ్వరమ్మకు డాక్టర్ వైఎస్సార్ బీమా సహాయం రూ.5లక్షలు ఖాతాలో జమ కాగా గురువారం అధికారులు ఈకేవైసీ చేయించారు. ఈ సందర్భంగా కోటేశ్వరమ్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు, సర్పంచ్ దోనె రజనికి, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గడపగడప నిధులతో 173 రోడ్ల నిర్మాణం

- ఇప్పటికే 116 రహదారుల నిర్మాణం పూర్తి
- తాగునీటికి ఇబ్బంది లేకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా
- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ వాణి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వాణి

పెడన: గడపగడపకు మన ప్రభుత్వం(జీజీఎంపీ) నిధులతో మండల పరిధిలోని 17 సచివాలయాల పరిధిలో నిధులు రావడంతో 173 రోడ్లకు గాను ఇప్పటికే 116 రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని పెడన ఎంపీపీ రాజులపాటి వాణి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ వాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఏఈ మాట్లాడుతూ జీజీఎంపీ నిధులు రూ.6.19 కోట్లతో 173 రోడ్ల పనులకు అంచనాలు రూపొందించగా, వీటిల్లో 116 రోడ్ల పనులు పూర్తయ్యాయన్నారు. జెడ్పీ నిధులు రూ.1.57 కోట్లతో 32 పనులకు గాను ఏడు పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఇంకా ఎవరైనా పనులు మొదలు పెట్టని వారుంటే ఎన్నికల కోడ్ రాకముందు ప్రారంభిస్తే వాటికి నిధులు విడుదలవుతాయని తెలిపారు. మండల పరిషత్ నిధులు రూ.కోటితో 45 పనులకు 37 పూర్తయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ వాణి మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. మత్రిగుంట, అచ్చయ్యవారిపాలెం గ్రామాలకు తాగునీటి కోసం ప్రత్యేకంగా ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. నందమూరు సర్పంచ్ పరసా నరసింహారావు మాట్లాడుతూ తమ గ్రామానికి కూడా తాగునీటి ట్యాంకర్ పంపాలని కోరగా, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎంపీపీ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొప్పెల్లి, అచ్చయ్యవారిపాలెం తాగునీటి సరఫరాకు రూ.5లక్షలు మంజూరు చేశామని తెలిపారు. వ్యవసాయంపై ఏవో జీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా 6,736 మంది రైతులకు రూ.6.8 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రాజులపాటి అచ్యుతరావు మాట్లాడుతూ మట్టి నమూనాల పరీక్షల సంఖ్య పెంచాలని కోరారు. విద్యుత్‌శాఖ ఏఈ జయరాం మాట్లాడుతూ పెనుమల్లి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిని నిర్మిస్తే పెడన, చేవేంద్ర సబ్‌స్టేషన్లపై భారం తగ్గుతుందని వివరించారు. అనంతరం విద్య, వైద్యం, పశుసంవర్ధకం, స్త్రీ,శిశు సంక్షేమం, హౌసింగ్, ఆర్టీసీ, ఎక్సైజ్ తదితర శాఖలపై సమీక్షించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పరసా వాకాలమ్మ, ఎంపీడీవో వి.రెడ్డయ్య, సర్పంచులు దావు భైరవలింగం, గరికపాటి వెంకట రామానాయుడు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలను వెన్నంటి నడిపిస్తున్న జగనన్న

- జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక
- రూ.16.55 లక్షలతో నిర్మించిన మహిళా సాధికార కార్యాలయం ప్రారంభం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, నరసింహారావు తదితరులు

మోపిదేవిలంక(మోపిదేవి): ప్రజల అవసరాలు తీరుస్తూ వెన్నంటి నడిపిస్తున్న జగనన్నకు తోడుగా నిలవాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. మండల పరిధిలోని మోపిదేవిలంకలో రూ.16.55 లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ, మహిళా సాధికార కార్యాలయ భవనాన్ని కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావుతో కలసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న అనేక సంక్షేమ పథకాలతో పాటు ప్రతి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. అలాంటి జగనన్నకు అందరూ తోడుగా నిలిచి రాబోవు ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని సూచించారు. తొలుత పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. కార్యాలయ ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ మోర్ల జ్యోత్స్న, ఎంపీపీ రావి దుర్గావాణి, ఎంపీటీసీలు దిడ్ల రాణి, సనకా వెంకట రాజేష్‌బాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, గ్రామ కార్యదర్శి ఉప్పాల వెంకటేశ్వరరావు, జిల్లా కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, మండల బీసీ కన్వీనర్ రాజులపాటి నాగేశ్వరరావు, ఎస్సీ మండల కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రరావు, లింగం జగదీష్‌కుమార్, మండల సచివాలయ కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరావు, మండల కో–ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, దిడ్ల రాంబాబు, మత్తి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మచిలీపట్నంటౌన్: చల్లరాస్తా సెంటరులో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులను నిర్వహించేందుకు నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. రూ.86 లక్షల దేవదాయశాఖ కామన్‌గుడ్ ఫండ్ నిధులతో వేణుగోపాల స్వామి ఆలయంలో రాజగోపురం, ముఖపండపం, యాగశాల, కల్యాణ మండపం, కళావేదిక, ప్రదర్శన కట్ట నిర్మాణ పనులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎంయూడీఏ చైర్‌పర్సన్ బొర్రా నాగదుర్గాభవాని, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, ఆలయ మాజీ చైర్మన్ గోళ్ల సుబ్రహ్మణ్యం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యం, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు, ఆలయ ఈఓ తిక్కిశెట్టి వీర వెంకటమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి సీఎం జగన్ ప్రత్యేక కృషి

మేయర్ వెంకటేశ్వరమ్మ



మచిలీపట్నంటౌన్: మచిలీపట్నం నగరాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అన్నారు. నగరంలోని 30వ డివిజన్‌లో రూ.22 లక్షలతో, 34వ డివిజన్‌లో రూ.20 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మిరియాల బసవపూర్ణమ్మ, బడే రేవతి, మన్నే శారద, రాసంశెట్టి వాణిశ్రీ , కో–ఆప్షన్ సభ్యులు బేతపూడి రవి, మట్టా తులసి, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, 30, 34 డివిజన్ల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్‌లు మిరియాల రాంబాబు, బడే భానుతేజ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన కిట్టు

మచిలీపట్నంటౌన్: గిలకలదిండి నుంచి మచిలీపట్నం వస్తున్న ఆటో ప్రమాదంలో గాయపడి జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) గురువారం పరామర్శించారు. ఈ ప్రమాదంలో గిలకలదిండి ప్రాంతానికి చెందిన ప్రయాణికులు గాయాలపాలయ్యారు.

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల పంపిణీ

మచిలీపట్నంటౌన్: జగనన్న కాలనీల్లో స్థలాలు పొందిన లబ్ధిదారులకు నగరంలోని అన్ని డివిజన్లలో గురువారం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పంపిణీ చేశారు. రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు అందజేశారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు చేతికి అందటంతో లబ్ధిదారుల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఎమ్మెల్యే పేర్ని నానిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

పిండ ప్రదానానికి ఏర్పాట్లు పూర్తి

మచిలీపట్నంటౌన్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పితృదేవతలకు పిండప్రదానం చేసే నగరంలోని నాగులేరు కాలువ గట్టుపై నగరపాలక సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పిండ ప్రదానానికి ముందు కాలువలో స్నానాలతో పాటు జల్లు స్నానాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎండ నుంచి రక్షణకు కాలువగట్టుపై షామియానాలను భారీగా ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు తాగునీరు, అల్పాహారం అందించేందుకు చర్యలు చేపట్టారు. నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ చింతా మౌనిక, 34వ డివిజన్ కార్పొరేటర్ బడే రేవతి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఎన్నికలపై పూర్తి అవగాహన అవసరం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజాబాబు



చిలకలపూడి(మచిలీపట్నం):ఎన్నికలప్రక్రియలో నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఎన్నికలు, కౌంటింగ్ ప్రక్రియలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రాజాబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం సాయంత్రం జెడ్పీ సమావేశ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ఎన్నికల అధికారులకు గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం విధివిధానాలపై ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్‌లో పనిచేస్తున్న చక్రపాణి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో జేసీ గీతాంజలిశర్మ, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఆర్డీవోలు ఎం.వాణి, పి.పద్మావతి, దాసి రాజు, ఎంయూడీఏ వీసీ పి.వెంకటరమణ, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ దుర్గాకిషోర్ పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షల నిర్వహణకు సన్నద్ధం అవండి

అధికారులతో డీఈవో తాహెరాసుల్తానా



మచిలీపట్నంటౌన్: ఈ నెల 18వ తేదీ నుంచి టెన్త్ పరీక్షలు నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, సీ కేటగిరీ కస్టోడియన్లు, ఎంఈవోలు సన్నద్ధం కావాలని డీఈవో తాహెరాసుల్తానా ఆదేశించారు. ఈ మేరకు స్థానిక ఆశీర్వాద భవన్‌లో గురువారం జరిగిన ఓరియెంటేషన్ కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ అధికారులు పరీక్ష కేంద్రాలను వెంటనే సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో కాన్ఫిడెన్షియల్ మెటీరియల్‌ను ఆయా పోలీస్‌స్టేషన్ల వద్ద రూట్ ఆఫీసర్ల ద్వారా డిపాజిట్ చేయాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలను సెల్‌ఫోన్ రహిత జోన్లుగా ప్రకటించాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎం.డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పరిజ్ఞానంతో భారతి సిమెంట్ తయారీ



మచిలీపట్నంటౌన్: అధునాతన పరిజ్ఞానంతో భారతి సిమెంట్ తయారుచేస్తున్నామని భారతి సిమెంట్స్ మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ సీహెచ్ కళ్యాణచక్రవర్తి, సీనియర్ టెక్నికల్ అధికారి ఎస్.భవానీశంకర్ తెలిపారు. స్థానిక చింతగుంటపాలెంలోని అబ్బాస్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో గురువారం భవన నిర్మాణ మేస్త్రీలకు సదస్సు నిర్వహించారు. భారతి సిమెంట్స్ తరఫున మేస్త్రీలు, కార్మికులకు లక్ష రూపాయల ప్రమాద బీమా పత్రాలను ఉచితంగా అందజేశారు. మౌలానా రషీద్ హుస్సేన్, మీర్జా ఫరహత్ అబ్బాస్ పాల్గొన్నారు.

గణపేశ్వరం–పెదగొడపాలెం రోడ్డు పనులకు శంకుస్థాపన


గణపేశ్వరం రోడ్డు శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

గణపేశ్వరం(నాగాయలంక): మండలంలోని గణపేశ్వరంలో పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన(పీఎంజీఎస్‌వై–3) నిధులు రూ.3కోట్ల 9లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు గురువారం శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన పలు ప్రధాన రహదారుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తవుతాయన్నారు. ప్రభుత్వంపై చంద్రబాబు, అనుకూల సంపన్న వర్గాల మేధావులు, పచ్చ పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నా, సామాన్య ప్రజలు వాటిని పట్టించుకోవడం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపే పేద ప్రజల విజయమని, అభివృద్ధికి పర్యాయపదమైన జగనన్నను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గణపేశ్వరం నుంచి పర్రచివర వరకు 4.10 కి.మీ పొడవుతో ఈ రహదారి నిర్మాణం జరుగుతుందని పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్స్(మొవ్వ) జేఈఈ రాజశేఖర రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, వైఎస్సార్‌సీపీ యువనేత సింహాద్రి వికాస్, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భోగాది శేషగిరిరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు తోట సాయిబాబు, సర్పంచ్ బెల్లంకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెదకళ్లేపల్లిలో శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి


పెదకళ్లేపల్లి ఆలయంలో మహా శివరాత్రికి వచ్చే భక్తుల కోసం ఏర్పాటుచేసిన బారికేడ్లు

పెదకళ్లేపల్లి(మోపిదేవి): దక్షిణకాశీగా పేరుగాంచిన పెదకళ్లేపల్లిలో శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామివారి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం ఉదయం నిత్య బలిహరణ నిర్వహించి రాత్రి శేషవాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. మహాశివరాత్రికి స్వామివారి దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు తెలిపారు. కృష్ణానది ఘాట్ వద్ద మోటార్ సహాయంతో మురుగునీటిని తొలగించారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. పోలీస్ బలగాలతో పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహిస్తున్నట్లు అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ తెలిపారు.

గూడూరు: గూడూరు మండలం కంకటావలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో చలవ పందిళ్లు, టెంట్లు వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రవేశానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. భక్తులకు దాతల సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈఓ తెలిపారు.

ఘంటసాల: ఘంటసాల గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి వారి దేవాలయం ముస్తాబైంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆలయ ధర్మకర్త ప్రత్యేక ఏర్పాట్లు చేయించినట్టు ఆలయ అర్చకుడు సాయి రామకృష్ణ తెలిపారు.

పేదవాడి కష్టాన్ని గుర్తించి ఆదుకునే జగనన్న

చేయూత సభలో ఉప్పాల హారిక, రాము


గరిశపూడిలో వైఎస్సార్ చేయూత చెక్కును అందిస్తున్న ఉప్పాల రాము, హారిక

కృత్తివెన్ను: ప్రతి పేదవాని కష్టాన్ని గుర్తించి ఆదుకునే మంచి మనసున్న వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పెడన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉప్పాల రాము అన్నారు. మండల పరిధిలోని గరిశపూడిలో గురువారం జరిగిన వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రాము మాట్లాడుతూ రాష్ట్రాన్ని సుభిక్షం చేయడంలో మన ముఖ్యమంత్రి జగనన్న దేశంలోనే ఆదర్శప్రాయుడని రాము అన్నారు. తనను నమ్మి జగనన్న శాసన సభ్యునిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించారని, మీరంతా జగనన్న పాలనలో జరిగిన మంచిని గుర్తించి ఫ్యాను గుర్తుపై ఓటేసి తనతో పాటు జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను అందించారు. అనంతరం మండల వ్యాప్తంగా 2,800 మంది మహిళలకు రూ.5.25 కోట్ల మేరకు వైఎస్సార్ చేయూత చెక్కును అందజేశారు. తొలుత జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కృష్ణా జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకట్రాజు, మహిళా కన్వీనర్ ఝాన్సీ, జేసీఎస్ కన్వీనర్ బాపూజీ, ఎస్సీ సెల్ కన్వీనర్ జాన్‌రత్నం, స్థానిక ఎంపీటీసీ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.


మచిలీపట్నంలోని కృష్ణాయూనివర్సిటీలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీపద్మావతి మహిళా హిందూ కళాశాల విశ్రాంత అధ్యాపకురాలు సుబ్బలక్ష్మిని సన్మానిస్తున్న కృష్ణా వర్సిటీ అధ్యాపకులు


అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవం పురస్కరించుకుని గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.విజయకళ్యాణిని సత్కరిస్తున్న ఎంపీపీ, తుంగల సుమతీదేవి, ఎంపీడీఓ మరియాదేవి, ఈఓపీఆర్డీ శైలజాకుమారి తదితరులు


బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకుని గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మహిళా అధ్యాపకులను సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ జగన్‌మోహనరావు, అధ్యాపకులు, విద్యార్థులు